COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం : విజయవాడ,

తేది : 26 ఫిబ్రవరి, 2018.

ఈరోజు డా॥ మిడియం బాబారావు అధ్యక్షతన జరిగిన సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ సమావేశం ఆమోదించిన తీర్మానాన్ని ప్రచురణార్థం విడుదల చేస్తున్నాం.

– జె.ప్రభాకర్
ఆఫీసు కార్యదర్శి

**విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.**
**విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమ్మెకు సిపిఐ(యం) మద్దతు.**

సమాన పనికి సమాన వేతనం, నేరుగా వేతనాలు చెల్లింపు, మరణించిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో, రెగ్యులరైజేషన్ తదితర డిమాండ్లు పరిష్కరించాలని ఫిబ్రవరి 20 నుండి విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సిపిఐ(యం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతూ తీర్మానిస్తున్నది. విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నది. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజలు సమ్మెకు మద్దతు తెలుపవలసిందిగా కోరుతున్నది.

విద్యుత్ సంస్థలలో రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల మంది కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, పీస్ రేట్ పద్ధతిపై అనేక సంవత్సరాలుగా పని చేస్తున్నారు. అతి తక్కువ వేతనాలతో వీరంతా పని చేస్తున్నారు. ఇస్తున్న వేతనాలు కూడా మధ్య దళారులకు చెల్లించడం వలన కార్మికులు నష్టపోతున్నారు. విద్యుత్ ప్రమాదాల బారిన పడి కార్మికులు చనిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వీరంతా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు జరగాల్సిన సమాన పనికి సమాన వేతనం, సమాన సౌకర్యాలు విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు చెల్లించడం లేదు. మహిళలకు మెటర్నిటీ లీవులు అమలు కావడం లేదు. ఈ సమస్యలను పరిష్కరించాలని, తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం అందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ గత సంవత్సర కాలంగా కార్మికులు అనేక ఆందోళనలు నిర్వహించారు. అయినా యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో కార్మికులు ఫిబ్రవరి 20 నుండి నిరవధిక సమ్మె చేపట్టారు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు జరిపి విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ(యం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. మధ్యదళారీ వ్యవస్థను రద్దు చేసి కార్మికులకు యాజమాన్యమే నేరుగా వేతనాలను చెల్లించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పీస్‌రేటు పద్ధతిని రద్దు చేసి నెల వేతనాలు చెల్లించాలని, తెలంగాణా తరహాలో వీరిని విద్యుత్ సంస్థ కార్మికులుగా విలీనం చేయాలని, ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది.

= = = =